29-04-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 216 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి



# మాట ఇస్తే నిలబడతా..

...మిగతాది 2 లో

## కెసిఆర్ ప్రసంగంలో పస లేదు.. సీఎం రేవంత్ రెడ్డి

**బీఆర్ఎస్ రజతోత్సవ సభలో భాగంగా కేసీఆర్ ఇచ్చిన ప్రసంగంపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ స్పీచ్‌లో అసలు పసలేదని, తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనుల వల్ల ఉన్న కడుపుమంటే కనిపిస్తోందంటూ మండి పడ్డారు. అంతేకాకుండా కర్రెగుట్ట ఆపరేషన్ ఆపాలని, శాంతి చర్చలకు తాము సిద్ధ మంటూ మావోలు పంపిన లేఖపై కూడా స్పందించారు.**

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 28:**

శాంతి చర్చల అంశం పై పార్టీ హైకమాండ్ కి కూడా సమాచారం ఇస్తాం. పార్టీ ఏం నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండాలి. అధిష్టానం కి పీస్ కమిటీ రిక్వెస్ట్ నీ పంపిస్తాం. ఆ వ్యవహారం అంతా మాజీ మంత్రి కె. జానారెడ్డి, ప్రభుత్వ సల హాదారు కే. కేశవ రావుతో చర్చలు జరిపారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని శాంతి చర్చల కమిటీ కలిసి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ము ఖ్యమంత్రి గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం కలిగిన జానారెడ్డితో భేటీ అయ్యారు. శాంతి చర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకు మార్, ప్రొ. హరగోపాల్ తో పాటు పలువురు ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి మావోయిస్టులతో చర్చలు జరిపే అంశంపై ఒక వినతి పత్రాన్ని అందించారు. ఈ విషయంలో కేంద్రంతో సంప్ర దింపులు జరపాలని కమిటీ ప్రతినిధులు కోరారు. నక్సలిజాన్ని ఒక సామాజిక కోణంలో చూస్తు న్నందున ఈ అంశంలో ఏ విధంగా ముందుకు వెళ్లొచ్చనే అంశంపై జానారెడ్డి, కేశవరావుతో ముఖ్యమంత్రి సమాలోచనలు జరిపారు.

ఎల్కతుర్తి సభలో కేసీఆర్ అంతా అక్కసే వెళ్లగ క్కారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబా ద్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మా ట్లాడిన రేవంత్ పలు అంశాలపై తన అభిప్రాయా లను వెల్లడించారు. కేసీఆర్ ఖజానాను లూటీ చేసి పోయి ఇప్పుడు అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరో పించారు. తాను ఇంకా ఇరవై ఏండ్లు రాజకీయా ల్లో ఉంటానని రేవంత్ నమ్మకం వ్యక్తం చేశారు.

# మోదీ పర్యటన విజయవంతం చేద్దాం



2 లో

- రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి
- సభకు తరలి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకూడదు
- త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కులు
- ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్

**జయభేరి, అమరావతి, ఏప్రిల్ 28 :**

అమరావతి రాజధాని పనుల పున:ప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోదీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై ఎన్డీఏ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు సోమవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు.

# మిస్ ఇండియా పోటీలకు సర్వం సిద్ధం



2 లో

**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరం 72వ మిస్ వరల్డ్2025 పోటీల కు ఆతిథ్యం ఇవ్వడానికి సర్వం సిద్ధమైంది. మే 7వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు ఈ ప్రతిష్ఠాత్మకమైన అందాల పోటీలు జరగనున్నాయి. ఈ వేడుకకు ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 140 దేశాలకు చెందిన అందమైన మహిళలు తరలిరానున్నారు. పోటీలో పాల్గొనే కంటెస్టెంట్స్ మే 6,7 తేదీల్లో హైదరాబాద్‌కు చేరుకోనున్నారు. మిస్ వరల్డ్ పోటీల ప్రాముఖ్యతను చాటేందుకు ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవాతో పాటు మిస్ ఇండియా 2023 విజేత నందిని గుప్తా ప్రచార కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు న్నారు. పోటీలు ప్రారంభం కావడానికి కేవలం 8 రోజులే సమయం ఉండటంతో, ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నా యి. నగరంలో అంతర్జాతీయ స్థాయికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ గ్రాండ్ ఈవెంట్‌ను విజయవంతంగా నిర్వ హించడానికి నిర్వాహకులు అన్ని చర్యలు తీసుకుంటున్నా రు. ప్రపంచంలోని అందమైన మహిళలందరూ ఒకే వేదికపై సందడి చేయనున్న ఈ పోటీలు హైదరాబాద్‌కు ప్రత్యేక గు ర్తింపును తీసుక రానున్నాయి. ఈ అద్భుతమైన వేడుక కోసం నగర ప్రజలు ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్నారు.



# ధరణితో రైతులకు కష్టాలు.. భూ భారతితో సుఖాలు

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**జయభేరి, అశ్వారావుపేట, ఏప్రిల్ 28:**

నాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో సుఖాలు చేకూరుతాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు

...మిగతాది 2 లో

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కే. రామకృష్ణారావు నియామకం



**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 28:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కే రామకృష్ణారావు నియామకమ య్యారు. ఆయనను సీఎస్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. రామకృష్ణారావు 1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. ప్రస్తుతం ఆయన తెలంగాణ ప్రభుత్వంలోనే ఆర్థిక ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతు న్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నా రు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనున్నది.దాదాపు 12 సంవ త్సరాల పాటు ఆర్థికశాఖలో కొనసాగుతూ వచ్చిన ఆయన.. 14 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లను తీర్చిదిద్దారు. ఇందులో 12 పూరిస్థాయి.. మరో రెండు ఓటాన్ అకౌంట్ బడ్జెట్లను తీర్చిదిద్దారు. తొలిసారిగా 2014 నవంబరు 5న పూర్తిస్థాయి బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు. 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన కే రామకృష్ణారావు.. ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లో గుంటూరు, ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా, విద్యాశాఖ కమిషనర్‌గా, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలందించారు. ఐఐటీ కాన్పూర్‌లో బీటెక్, ఐఐటీ ఢిల్లీలో ఎంటెక్, అమెరికాలోని డ్యూక్ యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. 2013,14లో ఉమ్మడి ఏపీ రాష్ట్ర విభజన ప్రక్రియలోనూ చురుగ్గా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా కొనసాగుతూ రాగా.. తాజాగా ప్రభుత్వం ఆయనను సీఎస్‌గా నియమించింది.

# పద్మ భూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ

**జయభేరి, న్యూఢిల్లీ:**

రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ భూషణ్ అవా ర్డును నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృ ష్ణకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆంధ్రప్రదే శ్ నుంచి కళా రంగంలో పద్మభూషణ్ అవార్డు నందమూరి బాలకృష్ణకు, సాహిత్యం, విద్యా రంగంలో పద్మశ్రీ అవా ర్డులు వాదిరాజ్ రాఘవేంద్రాచార్య పంచముఖి, కె.ఎల్. కృష్ణలకు, మాడుగుల నాగఫణి శర్మకు, కళా రంగంలో మిరియాల అప్పారావు (మరణానంతరం)కు ప్రకటించిం ది. పద్మ భూషణ్ అవార్డు అందుకోవడానికి నందమూరి బాలకృష్ణ కుటుంబంతో సహా ఢిల్లీ పార్లమెంటు దగ్గరకు చేరుకున్నారు. బాలకృష్ణతోపాటు ఆయన ఇద్దరు కుమా ర్తెలు, ఇద్దరు అల్లుళ్లు, కుమారుడు పార్లమెంటు దగ్గరకు చేరుకున్నారు.



▸▸ మొదటిపేజీ తరువాయి

## మాట ఇస్తే నిలబడతా..

ప్రజలు పదేళ్లు చాన్స్ ఇస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. కేటీఆర్, హరీష్ రావులను పిల్లగాళ్ళు అని కేసీఆర్ అన్నాడు. మరి వారినేందుకు అసెంబ్లీకి పంపిస్తున్నాడని ప్రశ్నించారు. సంవత్సరంన్నర నుండి పథకాలు తీసుకొచ్చాం. ఇప్పుడు వాటంన్నింటిని స్ట్రీమ్ లైన్ చేస్తున్నామని తెలిపారు. తాను చట్టప్రకారమే నడుచుకుంటానని..అరెస్టులు చేయమని డిమాండ్ వస్తోందని అరెస్ట్ చేయించలేనని స్పష్టం చేశారు. చేసిన పనులు చెప్పుకోవడంలో కొంత వెనకపడ్డామని. స్పీడప్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికార యంత్రాంగాన్ని స్ట్రీమ్ లైన్ చేశామని తెలిపారు.

కొంత మంది అధికారుల తీరు గురించి తనకు తెలుసని అయినా తప్పనిసరి పరిస్థితుల్లో కొనసాగించాల్సి వస్తోందన్నారు. కేసీఆర్ మాటల్లో స్పష్టత లేదని.. రాష్ట్ర ఖజానాను కేసీఆర్ పూర్తిగా ఖాళీ చేసి, ఇప్పుడు ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడుతున్నారని రేవంత్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనకు మధ్య దూరం పెరిగిందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. రాహుల్ గాంధీతో తనకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని స్పష్టం చేశారు.అవసరాలకు అనుగుణంగా కేసీఆర్, ప్రధాని నరేంద్ర మోదీ తమ వైఖరిని మార్చుకుంటున్నారని విమర్శించారు.

దేశానికి దివంగత ప్రధాని ఇందిరా గాంధీ లాంటి నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు చివరి 6 నెలలు నా పాలనపై చర్చ జరుగుతుందని వ్యాఖ్యానించారు. నక్సలైటన్లను ఏరివేసే ఆపరేషన్ కగార్ అంశం పై జాతీయ స్థాయిలో చర్చ జరగాలని రేవంత్ అన్నారు. కగార్ పై మా పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తామన్నారు. నేను కమిట్మెంట్ ఇస్తే చేసి తీరుతానని పార్టీ నేతలకు భరోసా ఇచ్చారు. అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ ఇస్తా అని చెప్పాను. ఇప్పించానన్నారు. అయితే కొంత మంది కాంగ్రెస్ నేతలు దారి తప్పుతున్నారని అన్నారు. పదవుల కోసం బ్లాక్ మెయిల్ చేసేలా మాట్లాడితే పదవులు రావన్నారు. నియోజకవర్గాల్లో తిరగండి అంటే హైదరాబాద్‌లో తిరుగుతున్నారని.. ఎమ్మెల్యే అయ్యాక మనోడు.. మందోడు అని ఉండదని స్పష్టం చేశారు. సీఎల్పీ సమావేశంలో అందర్నీ అప్రమత్తం చేస్తున్నా మార్పు రావడం లేదన్నారు. ప్రభుత్వ పథకాలను ఎమ్మెల్యేలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని, వారు వెళితేనే పథకాలు ప్రజల్లోకి వెళతాయని అన్నారు. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయని అన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని హెచ్చరించారు.

## మోదీ పర్యటన విజయవంతం చేద్దాం

**అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం**

ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. తెలంగాణకు హైదరాబద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోంది. మనకు కూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అమరావతిని నిర్మిస్తున్నాం. రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిది.

**ప్రజల్ని తప్పుదారి పట్టించే వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్చందంగా భూములు ఇచ్చారు. వారు ఇచ్చిన భూముల్లోనే రాజధాని నిర్మించడంతో పాటు తిరిగి వారికి రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తున్నాం. రాజధానిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. రోడ్ల నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం పెరగడంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. కానీ కొన్ని వ్యతిరేక శక్తులు కుట్రతో ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తాయి. అభివృద్ధిపై బురద జల్లే ప్రయత్నం చేస్తుంటాయి. మనం ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు చేస్తున్న మంచి పనులను గురించి కూడా వివరించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు తెలియజేయాలి. ఇబ్బందులను అధిగమిస్తూనే సంక్షేమం, అభివృద్ధి బాటను వీడటం లేదు.

**హామీలు నెరవేర్చుకుంటూ ముందుకు**

అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ మెందుకెళ్తున్నాం. పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కేంద్రం కేటాయించింది. యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్నక్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. వచ్చే నెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తాం.

**లాజిస్టిక్ హబ్‌గా రాయలసీమ**

రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుడతాం. 175 నియోజకవర్గాల్లోనూ రాబోయే రోజుల్లో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేసి చేసి వన్ ఫ్యామిలీ... వన్ ఎంట్రప్రెన్యూర్ సాకారం దిశగా అడుగులు వేస్తాం.

రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతాం. విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతాం. ఎరైన్‌కో రామాయపట్నంలో, అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ దిగ్గజ కంపెనీలు లక్ష కోట్లతో పెట్టుబడులు పెడుతున్నాయి. మిట్టల్ ప్లాంట్ పూర్తయితే రెండు స్టీల్ ప్లాంట్లు, దేశంలోనే ఎక్కువ స్టీల్ ఉత్పత్తి చేసే జిల్లాగా ఉమ్మడి విశాఖ రికార్డు సృష్టిస్తుంది. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్, ఆటో మొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తాం. రాయలసీమకు బెంగళూరు, హైదరాబాద్ అనుసంధాన హైవేలు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉంటాయి. తద్వారా లాజిస్టిక్ హబ్‌గా రాయలసీమ మారుతుంది.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## భూ భారతితో సుఖాలు

శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు.

అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్, తెలుపు కలెక్టర్ వేణు గోపాల్, ఆర్‌డిఓ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కాళ్ల బేరానికి పాకిస్తాన్

**భారత్ వైఖరితో తర్జనభర్జన అవుతున్న పాకిస్తాన్.. ఉగ్రదాడిని కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ సంచలన కామెంట్స్ చేస్తోంది. తమ పాత్రేమీ లేదంటూ ఒకరోజు.. యుద్ధానికి సిద్ధమంటూ మరోసారి వ్యాఖ్యలు చేస్తూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. ముఖ్యంగా.. పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది.**



తాజాగా.. పహల్గామ్ ఉగ్రదాడి వ్యవహారంలో రష్యా, చైనా జోక్యం చేసుకోవాలని కోరారు. భారత్ అబద్ధం చెబుతోందా?.. తాము వాస్తవాలు మాట్లాడుతున్నామా?.. అనే అంశాలను వెలికితీసేందుకు దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయొచ్చని ఖవాజా ఆసిఫ్ విజ్ఞప్తి చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ పాకిస్థాన్ సంయమనం పాటించాలని.. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చైనా కృషి చేస్తుందని వెల్లడించింది. అదేసమయంలో.. ఉగ్రవాదంపై పోరాటం అన్ని దేశాల ఉమ్మడి బాధ్యత అని స్పష్టం చేసింది. ఇప్పటికే.. పహల్గామ్ ఉగ్రదాడిని అమానవీయ చర్యగాపేర్కొంది డ్రాగన్.పహల్గాం ఉగ్రదాడి భారత్-పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది.

ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయిపహల్గాం ఉగ్రదాడి భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. దీని పర్యవసానంగా అటారీ-వాఘా సరిహద్దు మూసివేతతో సామాన్యుల జీవితాలు అస్తవ్యస్తమయ్యాయి. మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు, అలాగే 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. ఈ ఉద్రిక్తతలు వివాహాలు, కుటుంబ సంబంధాలు, సాంస్కృతిక బంధాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పహల్గాం ఉగ్రదాడి భారత్-పాకిస్థాన్ సంబంధాలలో మరో చీలికను సృష్టించింది.

ఈ దాడి వెనుక పాకిస్థాన్ మద్దతున్న ఉగ్రవాద సంస్థలు ఉన్నాయనే ఆరోపణలు భారత్‌లో ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఫలితంగా, రెండు దేశాల మధ్య దౌత్య చర్చలు

**200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. అయితే, దీర్ఘకాలిక వీసాలు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా కార్డులు, లేదా 'రిటర్న్ టు ఇండియా' స్టాంపులు కలిగిన వారిని సరిహద్దు దాటనివ్వకుండా అధికారులు నిరాకరించారు.సరిహద్దు మూసివేత భారత సంతతి కలిగిన విదేశీ పౌరులను కూడా ప్రభావితం చేసింది. పాకిస్థాన్‌లోని నాన్కానా సాహిబ్‌లో నివసిస్తున్న ఒక కెనడియన్ సిక్కు కుటుంబం వాఘా సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా, భారత ఇమ్మిగ్రేషన్, భద్రతా అధికారులు అడ్డుకున్నారు. వారిని దుబాయ్ ద్వారా విమాన మార్గంలో ప్రయాణించమని సూచించారు.**

స్తంభించాయి, అటారీ-వాఘా సరిహద్దు మూసివేయబడింది, ఇది రెండు దేశాల పౌరుల ప్రయాణాలను తీవ్రంగా ప్రభావితం చేసింది.ఉద్రిక్తతల నేపథ్యంలో, మూడు రోజుల్లో 450 మందికి పైగా భారతీయులు వాఘా సరిహద్దు ద్వారా పాకిస్థాన్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చారు. వీరిలో గురువారం 100 మంది, శుక్రవారం 300 మంది, శనివారం పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2025 ప్రసార బృందంలోని 23 మంది భారతీయులు ఉన్నారు. అదే విధంగా, 200 మంది పాకిస్థానీయులు భారత్ నుంచి తమ దేశానికి చేరుకున్నారు. అయితే, దీర్ఘకాలిక వీసాలు, ఓవర్సీస్ సిటిజన్స్ ఆఫ్ ఇండియా కార్డులు, లేదా 'రిటర్న్ టు ఇండియా' స్టాంపులు కలిగిన వారిని సరిహద్దు దాటనివ్వకుండా అధికారులు నిరాకరించారు.

సరిహద్దు మూసివేత భారత సంతతి కలిగిన విదేశీ పౌరులను కూడా ప్రభావితం చేసింది. పాకిస్థాన్‌లోని నాన్కానా సాహిబ్‌లో నివసిస్తున్న ఒక కెనడియన్ సిక్కు కుటుంబం వాఘా సరిహద్దు ద్వారా భారత్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించగా, భారత ఇమ్మిగ్రేషన్, భద్రతా అధికారులు అడ్డుకున్నారు. వారిని దుబాయ్ ద్వారా విమాన మార్గంలో ప్రయాణించమని సూచించారు. ఈ ఆంక్షలు సిక్కు యాత్రికులు, కుటుంబ సందర్శనల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే వారిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.సరిహద్దు మూసివేత భారత్-పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొనసాగుతున్న వివాహ సంబంధాలను దెబ్బతీసింది. రాజస్థాన్‌లోని బర్మేర్‌కు చెందిన షైతాన్ సింగ్ మరియు పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌కు చెందిన కేసర్ కన్వర్ మధ్య నాలుగేళ్ల క్రితం నిశ్చయమైన వివాహం, వీసా సమస్యల కారణంగా ఇప్పటివరకు జరగలేదు. ఫిబ్రవరి 28, 2025న వీసాలు మంజూరై, ఏప్రిల్ 30న సింధ్‌లోని అమర్‌కట్‌లో వివాహం జరగాల్సి ఉండగా, సరిహద్దు మూసివేతతో ఈ వేడుక రద్దయింది. షైతాన్ సింగ్ కుటుంబం అటారీ-వాఘా సరిహద్దుకు చేరుకున్నప్పటికీ, ఆర్మీ అధికారులు వారిని అనుమతించలేదు, దీనితో కుటుంబం తీవ్ర నిరాశకు గురైంది.భారత్-పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో నివసించే సోధా రాజ్‌పుత్ సమాజం దశాబ్దాలుగా రెండు దేశాల మధ్య వివాహ సంబంధాలను కొనసాగిస్తోంది. ఈ సంబంధాలు సామాజిక, సాంస్కృతిక సమైక్యతకు చిహ్నంగా నిలుస్తాయి. అయితే, పహల్గాం ఉగ్రదాడి మరియు దాని ఫలితంగా సరిహద్దు మూసివేత ఈ బంధాలను దెబ్బతీశాయి. షైతాన్ సింగ్ కుటుంబం వంటి అనేక కుటుంబాలు తమ బంధుత్వాలను కొనసాగించలేని పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.సరిహద్దు మూసివేత షైతాన్ సింగ్ కుటుంబాన్ని నిరాశపరిచినప్పటికీ, వారి వీసాల గడువు మే 12, 2025 వరకు ఉండటం ఒక చిన్న ఆశాకిరణాన్ని అందిస్తోంది. ఈ తేదీలోపు సరిహద్దులు తిరిగి తెరుచుకుంటే, వివాహ వేడుక జరిగే అవకాశం ఉంది. అయితే, ఈ ఆశ రెండు దేశాల మధ్య రాజకీయ ఒడిదొడుకులపై ఆధారపడి ఉంది.సరిహద్దు మూసివేత, కఠినమైన ఇమ్మిగ్రేషన్ ఆంక్షలు సామాన్య పౌరులకు, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లోని కుటుంబాలకు గణనీయమైన ఇబ్బందులను కలిగిస్తున్నాయి. వీసా గడువులు, ఓసీఐ కార్డులు, మరియు ఇతర పత్రాలపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సామాజిక సమైక్యతను కాపాడటానికి రెండు దేశాలు దౌత్య చర్చలను పునరుద్ధరించాలి. ఉగ్రవాదాన్ని నిరోధించడంతో పాటు, సామాన్య పౌరుల జీవితాలను రక్షించే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం.

# కొండల్లో, గుట్టల్లో జల్లెడ పడుతున్నారు



✍ జయభేరి, వరంగల్, ఏప్రిల్ 28 :

కర్రెగుట్టల్లో భద్రతా దళాల కూంబింగ్ ఆరో రోజూ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొత్త కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా జవాన్లు భారీ సొరంగాన్ని గుర్తించారు. మావోయిస్టులు ఇన్నాళ్లు ఇక్కడే తలదాచుకున్నట్టు అనుమానిస్తున్నారు. హిడ్మా తప్పించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దులోని కర్రెగుట్టల్లో ఆరో రోజూ కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం బ్లాక్ హిల్స్ అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపట్టారు. ఈ గుట్టలను అన్నివైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. దాదాపు వెయ్యి మంది వరకు తలదాచుకునేందుకు వీలుగా దీని నిర్మాణం ఉందిగుట్టలో పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని జవాన్లు గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలున్నట్లు తెలుస్తోంది. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. అటు ఈ గుట్టల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి.నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా.. మావోయిస్టులు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. మావోయిస్టులు ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు.. ఈ ఆపరేషన్ కొనసాగించాలని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్లంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. ఎంతో కష్టపడి కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు.. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా ప్రచారం జరిగింది. కానీ అధికారిక ప్రకటన వెలువడలేదు.మరోవైపు కర్రిగుట్టల నుంచి మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా.. మావోయిస్టు దళాలు తప్పించుకున్నట్టు తెలుస్తోంది. భద్రతా బలగాల రాకను పసిగట్టి మకాం మార్చినట్లు సమాచారం. ఈ ఆపరేషన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు తప్ప మరెవరూ చనిపోలేదని.. పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. ఎండలు మండుతున్న వేళ ఆపరేషన్ చేపట్టిన బలగాలు కూడా నీరసించిపోతున్నాయి. రోజుల తరబడి నడకతో 100 మందికి పైగానే జవాన్లు వడదెబ్బ, డీహైడ్రేషన్‌కు గురయ్యారని తెలుస్తోంది. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని.. ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్లంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది.రుద్రారం వరకు 90 కిలోమీటర్ల పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు.. బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. దట్టమైన అడవులను జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి.భద్రతా బలగాలు అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు గుట్టలపైకి ఎక్కగలిగాయి. మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి.ఈ ప్రాంతంలో ఆపరేషన్ ప్రారంభించిన తర్వాత.. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు చెబుతున్నారు.కూంబింగ్ జరుగుతుండగా.. శనివారం భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందినట్లుగా ప్రచారం జరిగింది.

కానీ.. ఇటు తెలంగాణ, అటు ఛత్తీస్‌గఢ్ పోలీస్ ఉన్నతాధికారులు నిర్ధారించలేదు.కర్రెగుట్టల అభయారణ్యంలో ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్‌ల ఏర్పాటు వేగంగా సాగుతున్నట్లు తెలుస్తోంది. నక్సల్స్‌కు కంచుకోటగా ఉన్న అబూజ్‌మడ్‌ను వీటితోనే ఛిన్నాభిన్నం చేశారు. అదే తరహాలో ఇక్కడా ఎఫ్ఓబీలు నెలకొల్పి మావోయిస్టులను నిలువరించాలని ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది.బ్లాక్ హిల్స్ సమీపంలో ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీమారంపాడు, పూజారికాంకేర్, నంబి, గల్గం, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూసుగుప్పలో బేస్ క్యాంపులు కొనసాగుతున్నాయి.

ప్రస్తుతం కర్రెగుట్టల కు అనుబంధంగా ఉన్న పాముసూరు, తడపల, పెనుగోలు ప్రాంతాల్లో వాటి ఏర్పాటు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ క్యాంపుల్లో దాని పరిధికి అనుగుణంగా 500 నుంచి 1000 మంది జవాన్లతో భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌లో.రక్షణ దళానికి చెందిన అత్యాధునిక హెలికాప్టర్లు కీలక భూమిక పోషిస్తున్నాయి. నిత్యం గుట్టలపై చక్కర్లు కొడుతున్నాయి. మావోయిస్టులు బంకర్లలో దాక్కున్నారన్న అనుమానంతో వారిని బయటకు రప్పించేందుకు పెద్దఎత్తున బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్లను వినియోగిస్తున్నట్లు సమాచారం.డజన్ల సంఖ్యలో అధునాతన డ్రోన్లతో బ్లాక్ హిల్స్‌ను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఈ ఆపరేషన్ మరో వారంపాటు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. బలగాలకు అందుకు సరిపడా సామాగ్రిని సిద్ధం చేసి పంపారు. ఈ ఆపరేషన్‌తో సమీప గిరిజన గ్రామాలు వణికిపోతున్నాయి.

# సభ విజయవంతంతో కాంగ్రెస్ పార్టీ గుండెలు దడేల్

- సభ సక్సెస్ లో భాగమైన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు
- ప్రతి ఒక్కరిని దగ్గరుండి సభకు తీసుకెళ్లి,క్షేమంగా ఇంటికి తిరిగి రావడంలో ముఖ్య భూమిక పోషించిన మా కార్యకర్తలకు కృతజ్ఞతలు
- సభకు వచ్చే జనసమూహాన్ని చూసి బయపడి ట్రాఫిక్ జామ్ చేయడంలో తమ హస్తన్ని ప్రదర్శించిన పోలీస్ అధికారులు
- మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణన్న



**జయభేరి, భూపాలపల్లి జిల్లా :**

సభ విజయవంతం కావడంలో కార్యక్రమంలో ఎటువంటి అపశృతి జరగకుండా ముఖ్య భూమిక పోషించిన పట్టణ మరియు మండల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలు నమ్మి అధికారాన్ని వాళ్ళకి ఇవ్వడం జరిగింది.ఒకే సంతకంతో నేను రెండు లక్షలు రుణమాఫీ చేస్తానని చెప్పి,ఆయన చేయలేకపోతున్నప్పుడు దేవుళ్ళ మీద ఒట్టు పెట్టుకున్నారు.నాకు తెలిసి భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమంత్రి భగవంతుడు మీద ఒట్టు వేసి నేను ఈ స్కీములు పూర్తి చేస్తా అని చెప్పి ఇంత ఘోరంగా మాట తప్పినట్టువంటి సందర్భాలు అది కేవలం రేవంత్ రెడ్డికి మాత్రమే దక్కింది.ఈరోజు దేవుని యొక్క ఆగ్రహాన్నికి కూడా రేవంత్ రెడ్డి కారకుడావుతారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లున్న ఎన్ని సమస్యలు వచ్చినా కరోనా లాంటి ఒక విపత్కరమైనటువంటి వ్యాధి వచ్చిన అవసరమైతే ఉద్యోగుల జీతాలైన ఆపివేస్తా తప్ప రైతుబంధు ఆపను అని రైతులకు వర్షం చినుకు పడకంటే ముందే పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ.5000/ ఇచ్చినట్టువంటి సందర్భం. కేసీఆర్ నేను ఉన్నంతకాలం ఈ రైతుబంధు ఆగడానికి వీలు ఉండదు అని చెప్పి ఆ రకంగా రైతుల విశ్వాసాన్ని చవి చూడటం జరిగింది.

ఆనాడు కేసీఆర్ రైతుబంధు ఇస్తుంటే అవసరమా రైతు బంధు పథకం అని సాక్షాత్తు నేటి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పెన్షన్ భార్యకి భర్తకు ఇద్దరికీ ఇస్తా అని చెప్పి కనీసం భర్త చనిపోయిన మహిళకు భర్తకి వచ్చే పెన్షన్ కూడా ఇవ్వలేకపోతున్నాడు. పెళ్ళి చేస్తే కళ్యాణలక్ష్మీ రూ. 1,00,000/ అదనంగా తులం బంగారం అన్నాడు దాని ప్రస్తావనే లేదు.

ఇళ్ళకోసం అప్లై చేసుకున్న అందరి పేర్ల లిస్ట్ చదివిన్రు మరి ఎంత మందికి మంజూరు అయింది ప్రజలకు తెలియకుండా దాచడంలో అధికారుల మతలబు ఏంటో అర్థం కావడం లేదు. అందుకే కేసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్నికి ఉన్న ఒక్కే ఒక్క విలన్ కాంగ్రెస్ పార్టీ అని. ముఖ్యమంత్రి స్థాయి నుండి కింది స్థాయి వరకు ఎవరూ కూడా ఈ రాష్ట్రాన్ని సమర్థవంతంగా చక్కటి పరిపాలన చేయాలన అవసరం ఉన్నట్టుగా వాళ్ళు గుర్తించడం లేదు. నేను తలుచుకుంటే కేసులు పెడుతుతా జైల్లో పెడుతా అని పోలీసు అధికారులను పెట్టి కంట్రోల్ చేయాలని చూస్తున్నారనేది స్పష్టంగా కనిపిస్తుంది.

అందుకు ఉదాహరణ నిన్న జరిగినటువంటి సభకు ఇంత మంది జనం వస్తా ఉంటే ప్రభుత్వం గుండెలు బరువెక్కినయి, వాళ్ళ గుండెల్లో రైలు పరిగెత్తినై కాబట్టే ట్రాఫిక్ కంట్రోల్ చెయ్యడంలో పోలీస్ అధికారుల డొల్లతనం కనిపించింది. గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు సంక్షేమ పథకాలు సరిగా అందినై కరెంటు సక్కగా వచ్చింది. పెన్షన్స్ టైమ్ కి వచ్చినయ్ అన్ని కూడా ఇచ్చిన మాట ప్రకారం అన్ని కూడా జరిగినవి. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయట్లేదని దానితోటి ఈరోజు ప్రజలకు మళ్ళీ కేసీఆర్ గుర్తొస్తున్నారు కాబట్టి ఒక కేసీఆర్ పిలుపునిస్తే పది లక్షల మంది జనం కదిలారు సభ విజయవంతం అయింది.సభ సక్సెస్ లో భాగమైన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు. ప్రతి ఒక్కరిని దగ్గరుండి సభకు తీసుకెళ్లి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షేమంగా ఇంటికి తిరిగి రావడంలో ముఖ్య భూమిక పోషించిన మా కార్యకర్తలకు కృతజ్ఞతలు.




## ప్రపంచ కార్మిక దినోత్సవంను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి పిలుపు

**జయభేరి, పరవాడ:**

పరవాడ సిఐటియు మండల మేడే సన్నాహక సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగాలతో 8 గంటల పని సాధించిన ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను కార్మికులందరూ పతాకావిష్కరణలో పాల్గొని సంస్కృతిక, సేవా కార్యక్రమాలు చేయాలని, కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక ,రైతు సంఘాలు మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయనీ అన్నారు.ఈ చట్టాలు అమలు జరిగితే ఇప్పుడున్న కార్మిక హక్కులు ఉండవని ప్రైవేటీకరణ, కాంట్రాక్టు పద్ధతిలో అతి తక్కువ జీతాలతో పని చేయడం పని భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు గురవుతారని ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మికులందరు పాల్గొనాలని ప్రచారం నిర్వహించి అనంతరం మే డే విజయవంతం చేయాలని కరపత్రం విడుదల చేశారు. పరవాడ మండలంలో 25 సెంటర్లో మేడే నిర్వహిస్తున్నట్లు మే డే ఉత్సావంతంగా విజయవంతంగా కార్మిక వర్గం పెద్దలు పాల్గొని జయప్రదం చేయాలని గని శెట్టి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వివి రమణ, ఎం సంతోష్ కుమార్, వై బాబురావు, ఆర్ శంకర్ రావు, పెంటారావు, పైడ్రాజు, రాజుతదితరులు పాల్గొన్నారు.


## అందరికి అందుబాటులో సులభతరంగా భూ భారతి

**జయభేరి, తాండూర్:**

అందరికీ అందుబాటులో సులభంగా ఉండే విధంగా భూ భారతి చట్టం తయారు చేయడం జరిగిందని రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రంలో రైతు వేదిక లో భూ భారతి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ,తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం తీసుకోని వచ్చిన భూ భారతి కొత్త చట్టంపై రైతులకు వివరించారు. రైతుల భూ సమస్యలు, కష్టాలు తదితర వాటిని ఎలా పరిష్కారం పొందవచ్చు రైతులకు వివరించారు. అనంతరం మీడియాతో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. గత పాలకులు ధరణి పేరుతో రైతులను, సామాన్య ప్రజలను తీవ్ర ఇబ్బందికి గురి చేశారని అన్నారు. ధరణి వల్ల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని అలనాటి టిపిసిసి అధ్యక్షులు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి నీ తీసేసి వేస్తామని చెప్పారని. అన్నట్టుగా భూ భారతి అనే చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ చట్టాన్ని అందరికీ అనుకూలమైన విధంగా రైతులకు సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా ఉండేవిధంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మరియు రెవెన్యూ సీనియర్ అధికారులు అధ్యయనం చేసి ఈ భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ చట్టం ద్వారా సులభంగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రతి రైతులకు ,సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యే విధంగా చట్టం తీసుకురావడం జరిగిందని దీని ద్వారా ఎలాంటి సమస్య ఉన్నా కూడా పరిష్కారం జరుగుతుందని అన్నారు. రైతులకు ప్రజలకు అవగహన కల్పించేందుకే ప్రతి గ్రామంలో మండల కేంద్రంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడమే ఆర్వీఎం లక్ష్యం

- సమాజంలో వైద్య విద్యకు మంచి భవిష్యత్తు
- పేద రోగులకు సేవలు అందిస్తేనే గౌరవం గుర్తింపు
- రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్య సేవలు అందించాలి
- ప్రపంచంలో మరణం లేనిది విద్యా వైద్యం మాత్రమే
- కేఎన్ఆర్ యుహెచ్ఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి



**జయభేరి, ములుగు, ఏప్రిల్ 28 :**

సమాజంలో అత్యంత ఆధరణ కలిగిన వైద్య విద్యకు మంచి భవిష్యత్తు ఉండగా, ప్రపంచంలో మరణం లేనిది విద్యా, వైద్యం మాత్రమేనని కేఎన్ఆర్ యుహెచ్ఎస్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నందకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా ములుగు లక్ష్మక్కపల్లి ఆర్వీఎం మెడికల్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ యాకయ్య అధ్యక్షతన జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైద్య విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో గ్రామీణ పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా రోగుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చక్కటి సేవలందిస్తే సమాజంలో గౌరవం గుర్తింపు దక్కుతుందని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్వీఎం ట్రస్టు నయా పైసా ఆశించకుండా ప్రజా వైద్యశాలగా గుర్తింపు తెచ్చుకుంటూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నట్లు ప్రశంసించారు. అయితే వైద్య విద్య గ్రాడ్యుయేషన్ తో ముగియదని స్పష్టం చేస్తూ నూతన సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పరిశోధన, ఉత్తమ పద్ధతి, పురోగతితో జ్ఞానం, నైపుణ్యత పెంచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. నిరంతరం వినూత్న విధానాలు, వ్యూహాలను అన్వేషిస్తూ సవాళ్లను అధిగమించడంపై దృష్టి పెట్టాలని, తద్వారా చక్కటి ఫలితాన్ని సాధిస్తారని తెలిపారు. నిరంతర విద్యార్థిగా గ్రాడ్యుయేట్ వైద్యులు భావిస్తూ ఆరోగ్య నిపుణుల సలహాలు స్వీకరించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పద్ధతులు, ఆధునిక అభ్యసన విధానాలపై వైద్య విద్య ఆధారపడి ఉండగా, మెరికల్లాంటి శిక్షకులు, చక్కటి వసతులు, బోధన, నైపుణ్యత కలిగిన ఆర్వీఎం మెడికల్ కళాశాల అగ్రశ్రేణి వైద్యులుగా తీర్చిదిద్దుతున్న ఘనత దక్కించుకుంటున్నట్లు చెప్పారు. కాగా వైద్య విద్యార్థులు సురక్షిత, నియంత్రిత వాతావరణంలో క్లినికల్ నైపుణ్యత సాధించాలని ఆకాంక్షించారు. వైద్య విద్య, నాణ్యత, సామర్థ్య ఆధారిత విధానంపై ఆర్వీఎం దృష్టి సారించి ఆనతి కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నట్లు తెలిపారు. వైద్య విద్య ప్రమాణాలు, బోధన పద్ధతులు, నిష్ణాతులైన నిపుణులతో కూడిన మెడికల్ కళాశాలలు నెలకొన్న పోటీ తత్వంలో దూసుకెళ్తాయని, తల్లిదండ్రులు వాటిని గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. అయితే తమ పిల్లలు డాక్టర్లు కావాలో...? మంచి డాక్టర్లుగా గుర్తింపు పొందాలో...? తల్లిదండ్రులు ఎంచుకోవాలని కోరారు. సమాజ భవిష్యత్తును నిర్దేశిస్తున్న వైద్య విద్యతో ఆరోగ్యకర వాతావరణ నెలకుంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## దేశంలోనే చారిత్రాత్మకం భూభారతి చట్టం అమలు

**జయభేరి, వర్గల్, ఏప్రిల్ 28 :**



రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కెసిఆర్ కు ఇంకా అహంకారం తగ్గలేదని, కడుపునిండా విషం నింపుకొని మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై చిమ్ముతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిప్పులు చెరిగారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం శాకారం టిజిఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియా గాంధీకి సాష్టాంగ ప్రణామం చేసిన కెసిఆర్ కాలం తిరగబడి ప్రజలు బుద్ధి చెప్పడంతో కాంగ్రెస్ పార్టీని విలన్ గా చూపిస్తున్నట్లు ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఖజానాను నిండా ముంచిన ఆయన కనీసం గ్రామస్థాయి సర్పంచులకు కూడా బిల్లు ఇవ్వకపోగా, తప్పును తమపై నెట్టుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియంతలా వ్యవహరించిన కేసీఆర్ సొంత ఎమ్మెల్యేలకు కూడా కలిసేందుకు ఒప్పుకోని ఆయన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటని నిలదీశారు. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేందికే భూభారతి చట్టం తేగా, తమ అక్రమాలు బయటపడతాయనే వారు గగ్గోలు పెడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రూ 2 లక్షల రుణమాఫీ చేసినందుకా...? మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నందుకా...? రూ 500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నందుకా...? పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నందుకా...? నీ ఏడుపులు పెడబబ్బలు అంటూ కెసిఆర్ ను ఆయన ప్రశ్నించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందని, ఏండ్ల తరబడిగా ఉన్న భూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి నోచనున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకోగా, గజ్వేల్ నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం తమ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజల్లో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తుండగా, రాబోవు రోజుల్లో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మరి మనూ చౌదరి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ భూమ్ రెడ్డి ఎలక్షన్ రెడ్డి గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి విజయ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ చంద్రకళ తహసిల్దార్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## భూ భారతి చరిత్రలో నిలిచిపోయే చట్టం

- ఈ చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాగా పని చేస్తుంది
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి

**జయభేరి, ఇబ్రహీంపట్నం :**

అబ్దుల్లాపూర్ మెట్ మండలం పరిధిలోని రైతులకు "ప్రజలకు పెద్దఅంబర్ పేట తార కన్వెన్షన్ లో భూ భారతి 2025 చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో పాటు పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సీ.నారాయణ రెడ్డి, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న నెదర్లాండ్ మాజీ మంత్రి ఐక్యరాజ్యసమితి సభ్యులు బర్ట్ కోయెండర్ పెద్ద ఎత్తున పాల్గొన్న రైతులు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త భూ భారతి చట్టం (భూమి హక్కుల రికార్డు) ద్వారా రైతులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. రైతుల భూములకు రక్షణ కవచం లాగ ఈ చట్టం పని చేస్తుందన్నారు. భూ భారతి ద్వార రైతులకు మేలు జరుగుతుందని.. వారి భూములపై అన్ని హక్కులు పొందవచ్చన్నారు. రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు భూ ఆధార్ ను కూడ ఏర్పాటు చేసిందన్నారు.

## మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ పై సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

- మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి



**జయభేరి, మేడ్చల్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్లనే మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ వచ్చిందని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. ఆదివారం మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకొని అనంతరం మాజీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవికి స్వీట్లు తినిపించు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పిడమర్తి రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు సహచర మంత్రులు అందరూ కలిసి మాదిగలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తూ తొమ్మిది శాతం రిజర్వేషన్ ఇచ్చే విధంగా కృషి చేశారన్నారు. వర్గీకరణకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు. మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు కాంగ్రెస్ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, కావలి చిన్నయ్య ముదిరాజ్, మీసాల మల్లేష్, కుండ ప్రవీణ్ కుమార్ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెహల్గంలో దాడులకు నిరసనగా గ్రామస్తుల కొవ్వొత్తుల ర్యాలీ

- పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య - మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు



**జయభేరి, ఏప్రిల్ 28:**

జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో పర్యాటకుల మీద ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం యువకులు బండి రవీందర్, కటికెల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలోని తెలుగుతల్లి విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన 28మంది ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా హిందుస్థాన్ జిందాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు మాట్లాడుతూ పెహల్గం లోని యాత్రికులపై ఉగ్రవాదులు దాడికి పాల్పడటం దుర్మార్గపు చర్య అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులు దీనికి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు కలసి పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, జర్నలిస్టులు సింగం పవన్ కుమార్, వట్టెం బాలకృష్ణ(భాను), నాయకులు చిత్తయ్య గౌడ్, సింగం నర్సింగ్ రావు, కొమ్ము లక్ష్మణ్, పరమేశ, శ్రీనివాసాచారి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన నీలం మధు

- ఎన్ఎంఆర్ టీం ఆధ్వర్యంలో 50,000 ఆర్థిక సహాయం
- సారయ్య ముదిరాజ్ కుటుంబానికి అండగా ఉంటాం నీలం మధు ముదిరాజ్

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 28 :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజవర్గం నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం సారయ్య సిద్దిపేటలో పని ముగించుకొని తిరిగి బస్వాపూర్ గ్రామానికి వస్తుండగా మార్గ మధ్యలో రాంపూర్ స్టేజి వద్ద జరిగిన యాక్సిడెంట్ లో బస్వాపూర్ గ్రామానికి చెందిన తాడెం సారయ్య ముదిరాజ్ మృతి చెందగా విషయం జిల్లా ముదిరాజ్ నాయకులు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ గారికి విషయాన్ని తెలపగ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి, నీలం మధు ముదిరాజ్ అన్నగారు ఎన్.ఎం.ఆర్ టీం సభ్యులు ద్వారా తాడెం సారయ్య కుటుంబానికి 50,000 వేల రూపాయలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర యువత నాయకులు రంజిత్, మహేష్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, హుస్నాపూర్ నియోజకవర్గ నాయకులు రవీందర్, కాశబోయిన, తరాల మహేందర్ ముదిరాజ్, సుంకరి ప్రదీప్ ముదిరాజ్ గుడిపల్లి తిరుపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు



## మండల ప్రజా పరిషత్ నిధులతో సి.సి డ్రైన్ నిర్మాణానికి శంకుస్థాపన

జయభేరి, పరవాడ:

పరవాడ గ్రామంలో సినిమా హాల్ జంక్షన్ పరిధిలో లో సి.సి డ్రైన్ నిర్మాణం కొరకు మండల ప్రజా పరిషత్ నిధులు నుండి విడుదల అయ్యిన సుమారు 10 లక్షల రూపాయలుతో చేపడుతున్న సి . సి కాలువ నిర్మాణానికి సోమవారం స్థానిక నాయుకులు చేతులు మీదగా కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. సి సి డ్రైన్ నిర్మాణానికి జంక్షన్ ప్రాంతానికి 10లక్షలు నిధులు కేటాయించునందుకు మండల ఎంపీపీ వెంకట పద్మా లక్ష్మికి స్థానిక ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీటీసీ పైల శ్రీనివాసరావు,సర్పంచ్ ఎస్ అప్పలనాయుడు, రైతు సంఘం అధ్యక్షుడు రెడ్డి శ్రీను, టి.డి.పి అధికార ప్రతినిధి పైల రామ చంద్రరావు, బొడ్డపు అయ్యబాబు, రెడ్డి నగేష్, బద్రి, జానీ రాంబాబు. చొప్ప సతీష్. దుంగల రవి,రొంగలి కన్నబాబు,కర్రీ ఎరినాయుడు, రెడ్డి ఎర్రి నాయుడు, సచివాలయం సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయం పద్ధతులతో సిరులను పండిస్తున్న రైతు



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలం కొర్ర తండా లో తనకున్న పొలంలో తక్కువ ఖర్చుతో నువ్వుల పంట వేసి అధిక దిగుబడితోపాటు లాభాలను ఆర్జిస్తున్నారు రైతు కోర్ర మంతా నాయక్ దేవరకొండ మండలంలోని గొట్టిముక్కల కొర్ర తండా గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు తనకున్న ఆరు ఎకరాల భూమిలో నూతనంగా వంగడాలను తెచ్చి నువ్వులను పండిస్తున్నాడు దేనికిగాను నాలుగుసార్లు భూమిని దున్ని నాలుగుసార్లు తడి పెట్టి 1200 రూపాయల విలువగల నువ్వుల విత్తనాలను జల్లారని దీంతో వంద రోజులలో పంట కాపు వచ్చిందని దీనికి గాని పొటాషియం యూరియా ఒకసారి వేసామని తెలిపారు. 10 నుండి15 వేల రూపాయలతో వేసిన పంటకు 60 నుంచి 70 వేల రూపాయల లాభం వస్తుందని తక్కువ పెట్టుబడి శ్రమ లేకుండా వేసిన పంటకు దిగుతూ దిగుబడితోపాటు లాభాలు వస్తున్నాయని రైతు తెలిపారు.

## అయుష్ కరాటే అకాడమీ గర్వించదగిన ఘనత



జయభేరి, దేవరకొండ :

వ్యవస్థాపకుడు, డైరెక్టర్ టి. చైతన్య, బ్లాక్ బెల్ట్ మాతూరి మహా విష్ణుమూర్తి, పున్న శ్రీజన్ భారతదేశం గర్వపడే రికార్డు సాధన అద్భుతమైన క్షణం, అపూర్వమైన విజయాన్ని నమోదు చేస్తూ,అయుష్ కరాటే అకాడమీ వ్యవస్థాపకుడు డైరెక్టర్ టి. చైతన్య , బ్లాక్ బెల్ట్స్ మాతూరి మహా విష్ణుమూర్తి, పున్న శ్రీజన్ కలిసి ప్రపంచ వ్యాప్తంగా గొప్ప ఘనత సాధించారు. భారత హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్లో తమ పేర్లను చిరస్థాయిగా లిఖించుకున్నారు. ప్రత్యేకమైన ఈ రికార్డు ప్రకారం, వారు 45,808 ఎయిర్ పంచెస్ (గాలిలో గుద్దులు) నిర్వహించడం జరిగింది. దీనిని 2025 ఏప్రిల్ 27న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం, హైదరాబాద్, తెలంగాణలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని విట్టల్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ ఘనత పట్ల వారిని గోపీ, నాగరాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మరియు పతకాలు ప్రదానం చేస్తూ గౌరవించారు. ఈ ఘనత ఆయుష్ కరాటే అకాడమీ యొక్క నిబద్ధత, శ్రమ మరియు నైపుణ్యానికి నిదర్శనం. ఈ సందర్భంగా సెన్సె టి. చైతన్య మాట్లాడుతూ.. ఈ విజయాన్ని మా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మా టీమ్ అందరికీ అంకితం చేస్తున్నాను. ప్రతి భారతీయ యువకుడు తన లక్ష్యాన్ని చేరుకోవడంలో ధైర్యంగా ముందడుగు వేయాలి అని అన్నారు.

రికార్డు అత్యధిక ఎయిర్ పంచెస్ 45,808 పంచులు 27 ఏప్రిల్ 2025 సరూర్నగర్ ఇండోర్ స్టేడియం, హైదరాబాద్. సంస్థానం ఇండియన్ హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్. ఆయోజకుడువిట్టల్ గోపీ, నాగరాజు చేతుల మీదుగా సర్టిఫికేట్లు, పతకాలు అందజేత.. అయుష్ కరాటే అకాడమీ మరోసారి నిరూపించుకుంది శ్రమ, నిబద్ధత, పట్టుదల ఉంటే ఏ విజయమైనా సాధ్యమే.

## శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న వడ్త్యా రమేష్



జయభేరి, డిండి :

డిండి మండలం దేవత్ పల్లి తండాలో కొలువైన శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన BRS దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్యా రమేష్ నాయక్. ఈ కార్యక్రమంలో BRS డిండి మండల నాయకులు రాఘవ చారి. మాజీ ఎంపిటిసి సరియ నాయక్ బావోజీ రామావత్ కిషన్ మూడవత్ లక్ష్మణ్ సభవత్ కిషన్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నల్గొండ జిల్లా నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు
- రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి
- కేసీఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టింది
- అల్అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు
- బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని దుష్టపన్నాగాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది, సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసింది
- తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారు
- విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



జయభేరి, దేవరకొండ :

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నల్గొండ జిల్లా నాయకులు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం దేవరకొండ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి అని ఆయన తెలిపారు .కేసీఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టింది అని ఆయన అన్నారు. అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు అని ఆయన అన్నారు.సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 20,25 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిన కాలినడకన సభకు చేరిన బిఆర్ఎస్ శ్రేణులు అని ఆయన తెలిపారు .అన్ని దారుల్లో వచ్చే వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ట్రాఫిక్ జాం పేరిట సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపారు అని ఆయన తెలిపారు.ఆర్టీవో అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాలు చెక్ చేయించారు అని ఆయన అన్నారు.స్కూల్ బస్సులు అద్దెకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారు అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని దుష్టపన్నాగాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది, సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసింది అని ఆయన తెలిపారు. సభకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేసి సంకుచిత బుద్ధిని మరోసారి కాంగ్రెస్ బయట పెట్టుకున్నది అని ఆయన తెలిపారు.అయినా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారు అని ఆయన అన్నారు.తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారు అని ఆయన అన్నారు. ఇది ఆరంభం మాత్రమే, ప్రజలను నమ్మించి నయవంచన చేసిన మీ మోసపూరిత వైఖరికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనది అని ఆయన అన్నారు.సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, టీవీల్లో లక్షల సంఖ్యలో వీక్షించిన నల్గొండ జిల్లా బిడ్డలకు మరొక్కసారి ఆయన ధన్యవాదాలు తెలిపారు.విలేకరుల సమావేశంలో గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,నీల రవికుమార్, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఏసీబీకి చిక్కిన శామీర్ పేట ఎస్ ఐ పరశురామ్

- ఎస్ ఐనీ నాంపల్లి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ వెల్లడి

జయభేరి, ఏప్రిల్ 28:



ఓ కేసు నుండి తప్పించడానికి వ్యక్తి .నుండి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కాడు శామీర్ పేట ఎస్ ఐ పరశురామ్.. ఈ నెల 23 న ఆయిల్ చీటింగ్ విషయంలో శామీర్ పేట ఎస్ ఐ పరశురామ్ వ్యక్తిని అతని స్నేహితులను కలిపి పోలీస్ స్టేషన్ లో విచారణ చేశాడు. అంతకుముందు ఈ కేసును ఉపసంహరించాలంటే 2 లక్షల రూపాయలు ఇవ్వాలని ఎస్ ఐ డిమాండ్ చేశారు.

దీంతో బాధితుడు తన స్నేహితులతో మాట్లాడి పోలీస్ స్టేషన్ కు డబ్బులు తీసుకుని రాగా తన కారులో పెట్టాల్సిందిగా ఎస్ ఐ సూచించారు. అయితే ఆ 2 లక్షల రూపాయల్లో అమౌంట్ తగ్గిందని సదరు బాధితుని మళ్ళీ స్టేషన్ కు పిలిపించాడు.

అమౌంట్ తగ్గిందని మళ్ళీ 25 వేలు డిమాండ్ చేయగా అంత ఇచ్చుకోలేని బాధితుడు చెప్పగా కానిస్టేబుళ్లకు ఇవ్వాలి అంటూ చివరకు 22 వేలు ఇవ్వాలని చెప్పారు. దీంతో ఎస్ ఐ వేధింపులు తాళలేక బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు సోమవారం స్టేషన్ లో డబ్బులు తీసుకుంటున్న ఎస్ ఐ పరశురామ్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అనంతరం ఎస్ ఐ పరశురామ్ ని అదుపులోకి తీసుకుని 22 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు.

ఎస్ ఐ పరశురామ్ ను నాంపల్లి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా లంచం అడిగిన నేరుగా ఏసీబీ నీ ఆశ్రయించాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు సమాచారం అందించాలని వారు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటమే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి కార్యాచరణ

- మండల స్థాయి పార్టీ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

జయభేరి, పరవాడ:



పరవాడ మండలం స్థానిక మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వైస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు అధ్యక్షతన మండల స్థాయి పార్టీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ హాజరేయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లాడుతూ మే నెల నాలుగవ తేదీన సాయంత్రం 4 గంటలకు సబ్బవరం మండలంలో నియోజకవర్గ స్థాయి పార్టీ కార్యాలయం ప్రారంభించడం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమంనకు ముఖ్య అతిదులుగా ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ, మాజీరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రివర్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాద్, పార్లమెంటు పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మ శ్రీ, హాజరు కానున్నారు తెలియజేస్తూ ఈ యొక్క కార్యక్రమానికి మండలంలో గల ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే లక్ష్యంగా వైఎస్ఆర్సిపి కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పార్టీ జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు,నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు వెన్నెల సన్యాసిరావు, నియోజకవర్గ యూత్ అధ్యకులు పెదిశెట్టి శేఖర్, మహిళా అధ్యక్షురాలు ధలాయి నదియా, సర్పంచ్ లు గొర్లి గోపి అమ్మలు బోండా కనకరావు, పెదముషిడివాడ సర్పంచ్ పల్లా అప్పారావు నాగమణి, గొర్లివాన్నిపాలెం ఎంపీటీసీ గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు, అప్పికొండ మహాలక్ష్మి నాయుడు,సుందరపు అప్పారావు, గొన్నా హేమచంద్ నాయుడు, బురద రాజు, వెన్నల సింహాద్రి, పల్లా గోవింద్, పాశిల దివ్య, బొబ్బిలి సత్తిబాబు ,ఉమా మహేశ్వరి, మాసవరపు అప్పారావు, శ్రవణ్,మడక సూరిబాబు, మోటూరు అప్పలనాయుడు, వై.ఎస్.ఆర్.సి.పి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదిజిల్లాలకు డీసీసీబీ చైర్మన్లను ప్రకటించిన సీఎం చంద్రబాబు

జయభేరి, అమరావతి:



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం పది జిల్లాలకు డీసీసీబీ ఛైర్మన్లను ప్రకటించారు. శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్ గా శివ్వల సూర్యనారాయణ(టీడీపీ), విశాఖ డీసీసీబీ ఛైర్మన్గా కోన తాతారావు(జనసేన), విజయనగరం డీసీసీబీ ఛైర్మన్గా కిమిడి నాగార్జున(టీడీపీ), గుంటూరు డీసీసీబీ ఛైర్మన్గా మాకినేని మల్లికార్జునరావు(టీడీపీ), కృష్ణా డీసీసీబీ ఛైర్మన్గా నెట్టెం రఘురామ్(టీడీపీ), నెల్లూరు డీసీసీబీ ఛైర్మన్గా ధనుంజయరెడ్డి(టీడీపీ), చిత్తూరు డీసీసీబీ ఛైర్మన్గా అమాస రాజశేఖర్ రెడ్డి(టీడీపీ), అనంతపురం డీసీసీబీ ఛైర్మన్గా కేశవరెడ్డి(టీడీపీ), కర్నూలు డీసీసీబీ ఛైర్మన్గా డి.విష్ణువర్ధన్ రెడ్డి(టీడీపీ), కడప డీసీసీబీ ఛైర్మన్గా .సూర్యనారాయణరెడ్డి(టీడీపీ)లను నియమించారు.



## క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలోని దేవరకొండ సివిల్ జడ్జి హరీష్ బాబు తో కలిసి క్రికెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జాలే నరసింహారెడ్డి PACS ఛైర్మన్.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కార్పొరేటర్ రౌతు



జయభేరి, పరవాడ:

పరవాడ మండలం లంకెలపాలెం జీవీఎంసీ పరిధిలో రాబోయే మరిడి మాంబ అమ్మవారి పండగ సందర్భంగా ఆర్ కె రాయల్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉత్తరాంధ్ర జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ వచ్చే జూన్ నెలలో జరగబోయే మరిడిమాంబ అమ్మవారి పండగ సందర్భంగా ఈ క్రికెట్ టోర్నమెంట్ను ఏప్రిల్ 28 నుంచి మే 14 వరకు నిర్వహించడం జరుగుతుందనీ ఇప్పటికే 50 జట్లు వరకు రిజిస్ట్రేషన్ చేయించుకొన్నాయని మొదటి బహుమతిగా 44,444, రెండవ బహుమతిగా 33,333, మూడవ బహుమతిగా 22,222 నిర్ణయ్యించడం జరిగిందనీ రిజిస్ట్రేషన్ ఫీ కింద 999 రూపాయలు కమిటీ వారికి కట్టి తమ జట్టును పేరు నోమోదు చేసుకోవాలని సంప్రదించ వల్సిన ఫోన్ నంబర్స్ 7799827177, 9866399738, 7981907314గా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో లంకెలపాలెం నాయుకులు, ఆర్ కె రాయల్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బందికి కూల్ జాకెట్లు




జయభేరి, విశాఖపట్నం:

వేసవి కాలంలో ఉష్ణతాపానికి గురి కాకుండా ఉండేలా విశాఖ పోలీస్ అదికారులు వినూత్న ఆలోచనను ఆచరణలో పెట్టారు. ట్రాఫిక్ సిబ్బందికి ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేలా వారికి కూల్ జాకెట్లను అందించారు.ఇటీవల కాలంలో ఢిల్లీలో జరిగిన ట్రాఫిక్ ఎక్స్ పో ద్వారా ఈ జాకెట్ల పనితీరును తెలుసుకున్న అదికారులు వీటిని గురుగ్రామ్ నుండి తప్పించి ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సీపీ శంఖబ్రత బాగ్చీ అందించారు.మండుటెండల్లో పనిచేసే ట్రాఫిక్ సిబ్బందికి చల్లదనం అందించేలా ఈ కూల్ జాకట్లు సహకరిస్తాయని,రేడియం స్టిక్కరింగ్ ఉండడంతో రాత్రిపూట కూడా ధరించి విధులు నిర్వహించవచ్చని తెలిపారు.



# సెంటిమెంట్ వర్కవుట్ అయితే హిట్ పక్కా!


చిరంజీవి కొత్త సినిమా కోసం ఓవైపు అభిమానులంతా ఎదురుచూస్తుంటే.. అనిల్ రావిపూడి తనతో షూట్ ఎప్పుడు మొదలుపెడతాడా? ఆ సెట్‌లోకి తానెప్పుడు ఎంట్రీ ఇస్తానా.. అని మెగాస్టార్ ఎదురు చూస్తున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే తెలియజేశారు. 'ఈ కథలోని సీన్స్‌ని అనిల్ వివరిస్తుంటే నవ్వు ఆపుకోలేకపోయా. ఈ మూవీ సెట్‌లోకి ఎప్పుడు అడుగు పెడతానా.. అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.' అని చిరంజీవి అన్నారు. ప్రస్తుతం అనిల్ ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్ పనిమీద వైజాగ్‌లో ఉన్నారు. కథ రీత్యా సెకండ్ హాఫ్‌లో చిరంజీవి పాత్ర వైవిధ్యంగా ఉంటుందట. చిత్తూరు యాసతో డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్‌తో మెగాస్టార్ కనిపిస్తారట. దానికోసం అనిల్ ప్రస్తుతం కసరత్తులు చేస్తున్నారు. ఇందులో కథానాయికగా నయనతార ఖరారైనట్టు వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ సినిమాకోసం ఆమె భారీ పారితోషికాన్ని డిమాండ్ చేశారట. అలాగే ఈ కథలో సిస్టర్ పాత్ర చాలా కీలకమని తెలుస్తున్నది ఆ పాత్రను నటి జ్యోతిక పోషించనున్నట్టు సమాచారం. వీరిద్దరూ కలిసి రజనీకాంత్‌తో నటించిన 'చంద్రముఖి' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు చిరంజీవితో వీరిద్దరూ కలిసి నటించబోతున్నారు. ఇది కూడా పక్కా హిట్ అని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీకృష్ణుడిగా ఎవరంటే?



దర్శకధీరుడు రాజమౌళి జీవితాశయం 'మహాభారతం'. ఈ విషయాన్ని ఆయనే పలు సందర్భాల్లో చెప్పారు. 'మహాభారతం' తీయడం తన జీవితాశయమని, కాకపోతే దాన్ని తెరకెక్కించాలంటే ప్రస్తుతం తనకున్న అనుభవం చాలదని, మహాభారతాన్ని ఒకట్రెండు భాగాల్లో చెప్పలేమని.. కనీసం అయిదారు భాగాలన్నా తీయాల్సుంటుందని పలు సందర్భాల్లో రాజమౌళి అన్నారు. అయితే.. ఇటీవల ఓ నేషనల్ చానల్ ఇంటర్వ్యూలో 'మహాభారతం' గురించి రాజమౌళి చెప్పిన విషయాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. దాంతో రాజమౌళి 'మహాభారతం' ఇప్పుడు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. 'మీరు మహాభారతం తీస్తే.. ఏఏ పాత్రలకు ఎవర్ని తీసుకుంటారు?' అన్న ప్రశ్నకు రాజమౌళి సమాధానమిస్తూ.. 'శ్రీకృష్ణ పాత్రకు తారక్‌ని తీసుకుంటా. ఎందుకంటే ఆ పాత్రను తన స్థాయిలో ఎవరూ రక్తికట్టించలేరు. అతనిలో వాళ్ల తాతగారి పోలికలుంటాయి. అతన్ని కృష్ణుడిగా ఆడియన్స్ అంగీకరిస్తారు. అలాగే.. కర్ణుడిగా ప్రభాస్‌ను తప్ప మరొకర్ని ఊహించలేను.' అని తెలిపారు. రీసెంట్‌గా జరిగిన 'హిట్ 3' వేడుకలో 'నా మహాభారతంలో నాని కూడా ఉంటాడు. అయితే ఏ పాత్రో చెప్పను.' అని వేలాది మంది సమక్షంలో ప్రకటించారు రాజమౌళి. దాంతో నానిని రాజమౌళి ఏ పాత్రకు అనుకుంటున్నారు? అనేది హాట్ టాపిక్‌గా మారింది. మొత్తంగా రాజమౌళి 'మహాభారతం'లో ఎన్టీఆర్, ప్రభాస్, నాని కన్‌ఫార్మ్ అయ్యారన్నమాట. ఇంకెంతమంది హీరోలు ఈ ప్రస్టేజియస్ ప్రాజెక్టులో భాగం అవుతారో చూడాలి.

# శర్వా38లో డింపుల్



హీరో శర్వానంద్ కెరీర్‌లో తొలి పానిండియా సినిమాకు రంగం సిద్ధమైంది. సంపత్‌నంది దర్శకుడు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కె.కె.రాధామోహన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతున్న ఈ పానిండియా సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇందులో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఇందులో ఓ క్రూషియల్ రోల్ కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేశారు దర్శకుడు సంపత్‌నంది. కథలో చాలా కీలకంగా ఈ పాత్ర ఉంటుందని, ఈ పాత్రకు డింపుల్ పర్‌ఫెక్ట్‌గా సరిపోతుందని మేకర్స్ చెబుతున్నారు. 1960లో ఉత్తర తెలంగాణమహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన యధార్ధ గాధ ఆధారంగా ఈ సినిమా రూపొందనున్నది. త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తామని, తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కూడా సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సమర్పణ: లక్ష్మీ రాధామోహన్.




# నేను సంపాదించింది ఇంతే..

కొన్ని రోజుల క్రితం తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ కేసు సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. సినీ ప్రముఖులతో పాటు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లపై వరుసగా పోలీస్ కేసులు నమోదయ్యాయి. ఇందులో ప్రమేయమున్న వారందరికీ హైదరాబాద్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. కొందరు విచారణకు కూడా హాజరైతామెలాంటి పరిస్థితుల్లో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేశామో వివరణ కూడా ఇచ్చుకున్నారు. మరికొందరు సెలబ్రిటీలైతే సోషల్ మీడియా ద్వారా తమ వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో తాజాగా ఇదే విషయంపై మరోసారి స్పందించింది రీతూ చౌదరి. 'నేను బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయలేదు అని చెప్పను. కానీ చేసింది ఎన్ని అనేది కూడా చూడాలిగా. నేను చాలా బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసినట్టు ఇష్టమొచ్చినట్టు రాయద్దు కదా. దాని గురించి తెలియనప్పుడు నేను చేశాను. తెలిశాక అసలు వాటి జోలికి వెళ్లలేదు. తప్పు అని తెలియనప్పుడు చేసాను' 'అన్ని చోట్ల బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారు. ఇంక తప్పు అని నాకెలా తెలుస్తుంది. అక్కడకు కూడా నేను ఒక రెండిటికి మాత్రమే ప్రమోట్ చేశాను. తెలిసాక నేను చేసింది తప్పు అని వీడియో కూడా పెట్టాను. మళ్లీ ఎవరూ చేయొద్దు అని చెప్పాను. బెట్టింగ్ యాప్స్ లో లక్షలు, కోట్లు ఏమీ ఇవ్వరు. మధ్యలో చాలా మంది మీడియేటర్లు ఉంటారు. ఆ ప్రమోషన్ నా దగ్గరకు వచ్చేసరికి ఒక్కో వీడియోకు 50 వేలు, 60 వేలకు మించి రాదు' అని చెప్పుకొచ్చింది రీతూ చౌదరి. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.

# సమంత బెస్ట్ మూవీస్ ఇవే!

టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్‌లో సమంత చాలా సినిమాల్లో నటించింది. ఈ బ్యూటీ నటించిన చాలా సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాయి. అంతే కాకుండా సమంత నటించిన ప్రతి సినిమా కూడా సామ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. ఎందుకంటే అంతలా ఈ బ్యూటీ పాత్రలకు ప్రాణం పోసి నటించిందనే చెప్పాలి. కాగా, సమంత నటించిన బెస్ట్ 5మూవీస్ ఏవో ఇప్పుడు మనం తెలుసుకుందాం.
ఓబేబీ సినిమాలో సమంత చాలా అద్భుతంగా నటించింది అనే చెప్పాలి. వృద్ధాప్యం నుంచి యవ్వనానికి వచ్చిన ఓ అమ్మాయిలా ఈ అమ్మడు తన నటనతో ప్రతి ఒక్కరి మనసు దోచేసుకుంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇప్పటికీ ఈ సినిమా అంటే చాలా మందికి ఇష్టం. రామ్ చరణ్ సరసన నటించిన రంగస్థలం సినిమా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ మూవీలో ఈ అమ్మడు రామలక్ష్మి పాత్రలో అదరగొట్టింది. అచ్చం పల్లెటూరి అమ్మాయిలా తన నటనతో, అందంతో విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుంది. ఈ బ్యూటీ తీసిన సినిమాల్లో ఇది బెస్ట్ ఫిల్మ్ అని చెప్పవచ్చు. అక్కినేని నాగచైతన్యతో సమంత తీసిన సినిమాల్లో ఏమాయ చేశావే, మజిలీ మూవీ ఈ రెండు సినిమాలు చాలా బెస్ట్ ఫిల్మ్స్. ఈ సినిమాల్లో జెస్సీ పాత్రలో, శ్రావణి పాత్రలో సమంత ఇరగదీసింది. మంచి గుర్తింపు తెచ్చుకుంది.





# మిస్టరీ కిష్కింధపురి

హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ నటిస్తున్న హారర్ మిస్టరీ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ కథానాయిక. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. సాహు గారపాటి నిర్మాత. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉంది. ఈ నేపథ్యంలో ఆదివారం ఈ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. మైథాలజీ గ్రాండియర్‌నీ, ఓ మిస్టరీని ఈ టైటిల్ సూచిస్తున్నది. బెల్లకొండ సాయిశ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్‌లు చేతిలో టార్చ్‌లు పట్టుకొని అడవిలో ఏదో వెతుకుతూ.. ఎక్సయిటింగ్ ఎక్స్‌ప్రెషన్స్‌తో పోస్టర్‌లో కనిపిస్తున్నారు. బ్యాగ్రౌండ్‌లో కనిపిస్తున్న పాడుబడ్డ బంగ్లా కథపై ఆసక్తిని రేకెత్తిస్తున్నది. ఈ నెల 29న ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రానికి కెమెరా: చిన్మయ్ సలాస్కర్, సంగీతం: సామ్ సిఎస్, సమర్పణ: శ్రీమతి అర్చన, నిర్మాణం: షైన్ స్క్రీన్స్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com